తొర్రూరు: కంఠాయపాలెం వంపువాగును పరిశీలిస్తున్న ఎస్సై ఉపేందర్

తొర్రూరు: ఉధృతంగా ప్రవహిస్తున్న కంఠాయపాలెం-గుర్తూరు వాగు

తొర్రూరులో ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు

నెల్లికుదురు - మహబూబాబాద్ రహదారిపై రావిరాల వద్ద కాజ్‌వే పైనుంచి ప్రవహిస్తున్న వరద

కురవి : ఆలయ పరిసరాల్లో జలమయమైన 747కాలనీ

కుండపోత..

- జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం
- ఉప్పొంగిన వాగులు వంకలు
- పలుచోట్ల నిలిచిన రాకపోకలు
- విరిగిన చెట్లు, కరెంట్ స్తంభాలు

మహబూబాబాద్ రూరల్/ తొర్రూరు/ నెల్లికుదురు/ గార్ల/ నర్సింహులపేట/ చిన్నగూడూరు/ కేసముద్రం/ కొత్తగూడ/ దంతాలపల్లి/ గూడూరు/ కురవి, ఆగస్టు 31 : తుఫాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా శనివారం వర్షం కుండపోతగా కురిసింది. ప్రధానంగా కొత్తగూడ, గంగారం, గూడూరు మండలాల్లో భారీగా పడింది. జిల్లా వ్యాప్తంగా చెరువులు, కుంటలు, వాగులు పొంగాయి. వర్షం పత్తి, వరి, మక్కజొన్న, పసుపు పంటలకు ప్రాణం పోసింది. మహబూబాబాద్ పట్టణంలోని నిజాం చెరువు వలుగు పడుతోంది. మున్నేరువాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. మున్సిపాలిటీ వార్డుల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు వాన జోరుగా పడింది. కొత్తగూడ మండలంలో 8.8 సెంటీమీటర్లు, గంగారంలో 7.2, బయ్యారంలో 6.8, గార్లలో 6.9, డోర్నకల్‌లో 9.5, కురవిలో 6.7, మానుకోటలో 7.7, గూడూరులో 7.5, కేసముద్రంలో 3.4, నెల్లికుదురులో 5.1, నర్సింహులపేటలో 5.7, చిన్న గూడూరులో 5.1, మరిపెడలో 7.5, దంతాలపల్లిలో 2.4,

నర్సింహులపేట : ఉధృతంగా ప్రవహిస్తున్న ఆకేరువాగు

తొర్రూరులో 1.9, పెద్దవంగరలో 1.9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. తొర్రూరు మండలం ఉదయం 8.30గంటల నుంచి 10 గంటల వరకు ఎడతెరిపి లేకుండా 5సెంటీమీటర్ల వర్షం కురిసినట్లు అధికారులు తెలిపారు. అమ్మాపురం ఎలికట్ట తదితర చెరువులు మత్తడి పోస్తుండగా, తొర్రూరు పెద్ద చెరువుకు భారీగా వరద చేరింది. తొర్రూరు పట్టణంలోని పద్మశాలి బజార్ ఎస్‌బీఐ రోడ్‌లో ఇళ్లలోకి వరద నీరు చేరగా వస్తువులు తడిసి ఇబ్బందులు పడ్డారు. వరంగల్ కంభం ప్రధాన రహదారిపై డీసీసీ బ్యాంక్, బస్టాండ్ సమీపంలో వరదనీటి ప్రవాహానికి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కంఠాయపాలెం రహదారిలో వంపువాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున రాకపోకలు నిలిచాయి. మండల వ్యాప్తంగా మొత్తం 58 చెరువులు ఉండగా, వాటిలో 20చెరువులు అలుగు పోస్తున్నాయి. నెల్లికుదురు మండల కేంద్రం శివారు - బ్రాహ్మణ కొత్తపల్లి మధ్య కాజ్‌వే పైనుంచి వరద ప్రవహిస్తోంది. తహసీల్దార్, ఎంపీడీవోలు మండలంలోని వివిధ ప్రాంతాల్లోని లోతట్టు కాజ్‌వేలను పరిశీలించారు. నెల్లికుదురు - మహబూబాబాద్ ప్రధాన రహదారిపై రావిరాల వద్ద కాజ్‌వే పైనుంచి వరద ఉధృతంగా ప్రవహిస్తుండగా రాకపోకలు నిలిచాయి. మహబూబాబాద్ నుంచి తొర్రూరు, తొర్రూరు నుంచి మహబూబాబాద్ వెళ్లేవారు ప్రత్యామ్నాయ మార్గాల గుండా వెళ్తున్నారు. ఎస్సై చిర్ర రమేశ్‌బాబు చేరుకొని వరద ఉధృతిని పరిశీలించారు. పెద్దవంగర మండలంలోని చెరువులు, కుంటల్లోకి వరదనీరు చేరి మత్తడికి సిద్ధంగా ఉన్నాయి. గంట్లకుంట గ్రామంలో బలమైన గాలులకు విద్యుత్ స్తంభాలు విరిగి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వ్యవసాయ మోటార్లకు త్రీ ఫేజ్ కరెంట్ లేదు. కొన్ని వీధులకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే స్పందించి స్తంభాలను సరిచేశారు. గార్ల మండలం రాంపురం పాకాల ఏరు శనివారం ఉధృతంగా ప్రవహిస్తుండగా రాంపురం, మద్దివంచ గ్రామాల్లో రాకపోకలు నిలిచాయి. నర్సింహులపేట మండలంలోని ఆకేరువాగు పొంగి పొర్లుతోంది. కొమ్ములంచ కొత్త చెరువు మత్తడి పోస్తోంది. లోలెవల్ బ్రిడ్జి పైనుంచి వరద ఉధృతం గా ప్రవహిస్తుండగా రాకపోకలు నిలిచాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ నాగరాజు, ఎస్సై రమేశ్ సూచించారు. చిన్నగూడూరు మండలంలో కురిసిన వర్షానికి తుమ్మలచెరువు అలుగు పోసేందుకు సిద్ధంగా ఉంది. కేసముద్రం, కొత్తగూడ మండలాల్లో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. పలు గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. దంతాలపల్లి పాలేరువాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. దంతాలపల్లి మండలం పెద్దముప్పారం వెళ్లే రహదారిలో పాలేరువాగు బ్రిడ్జి పైనుంచి వరద ప్రవహిస్తుండగా రాకపోకలు నిలిచాయి. దంతాలపల్లి-సూర్యపేట రహదారిపై చెట్లు విరిగి పడగా పోలీసులు జేసీబీతో తొలగింపజేశారు. పాకాలవాగు గూడూరులోని బ్రిడ్జిని ఆనుకొని ఉధృతంగా ప్రవహిస్తున్నది. ఎస్సై గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. గూడూరు-అయోధ్యపురం దారిలో చెట్టు రోడ్డుపై కూలడంలో పక్కనున్న విద్యుత్ స్తంభం కూలింది. అధికారులు వెంటనే స్పందించి చెట్టును తొలగించి, మరో స్తంభాన్ని ఏర్పాటు చేయడంతో రాకపోకలు కొనసాగాయి. కురవి, సీరోలు మండలాల్లో చెరువులు, కుంటలు మత్తడి పోసేందుకు సిద్ధంగా ఉన్నాయి. కురవి వీరభద్రస్వామి ఆలయ సమీపంలో 747 కాలనీ జలమయమై రాకపోకలకు ఇబ్బందిగా మారింది. మురికి కాల్వల నిర్వహణ సరిగా లేకపోవడంతో రోడ్డుపై మోకాలు వరకు నీళ్లు ప్రవహిస్తున్నాయి.

దంతాలపల్లి: అప్పాపురం వద్ద బ్రిడ్జి పైనుంచి ప్రవహిస్తున్న పాలేరువాగు

కేసముద్రం మండల కేంద్రంలోని సంతోష్‌నగర్ నిలిచిన నీరు

కొత్తగూడ: కొత్తగూడలో పొంగిన వాగులో చేపలు పడుతున్న మత్స్యకారులు

గూడూరు : వాగు వద్ద బారికేడ్స్ ఏర్పాటు చేసిన ఎస్సై

చిన్నగూడూరులో కురుస్తున్న వర్షం

కేసీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే

కేసీఆర్‌తో శంకర్‌నాయక్

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 31 : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు శనివారం ఎర్రవల్లిలోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. మానుకోట నియోజకవర్గ సమస్యల గురించి చర్చించారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాలి

డోర్నకల్, ఆగస్టు 31: గణేశ్ నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ భూక్యా రాజేశ్ సూచించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో వివిధ కుల, మతస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేశ్ మండపాలను రోడ్లపై ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించొద్దని, మండపాలకు పోలీసు, విద్యుత్ శాఖల పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఎస్సై వంశీధర్, మైనార్టీ నాయకులు ఖాదార్‌బాబా, సలీమ్ పాల్గొన్నారు.

'వడ్డెరుల అభ్యున్నతికి నిధులు కేటాయించాలి'

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 31 : వడ్డెర కులస్తుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు సంపంగి రామచంద్రు అన్నారు. శనివారం పట్టణంలో వడ్డెర ఆత్మ గౌరవ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ శ్రమశక్తిని నమ్ముకుని జీవిస్తున్న వడ్డెర కులస్తులను ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. రాందాసు, శ్రీనివాస్, ఎల్లయ్య, వెంకటమల్లు, వెంకన్న, చిరంజీవి, ఐలయ్య పాల్గొన్నారు.

సీఐ రాజేశ్, ఎస్సై వంశీధర్‌కు సన్మానం

సీఐ, ఎస్సైని సన్మానిస్తున్న నాయకులు

గార్ల, ఆగస్టు 31: నూతనంగా బాధ్యతలు చేపట్టిన డోర్నకల్ సీఐ భూక్యా రాజేశ్, ఎస్సై వంశీధర్‌ను శనివారం పట్టణ మైనార్టీ నాయకులు పోలీస్ స్టేషన్‌లో శాలువతో ఘనంగా సన్మానించారు. మైనార్టీ నాయకులు ఖాదర్‌బాబా, సలీమ్, రాజాలీ పాల్గొన్నారు.

విద్యార్థిని ఉన్నత చదువులకు ఆర్థికసాయం

విష్ణునాయక్‌కు చెక్కు అందజేస్తున్న భూపాల్‌నాయక్

కురవి, ఆగస్టు 31: సీరోలు మండలం కలెక్టర్‌తండాకు చెందిన బానోత్ విష్ణునాయక్ కుమార్తె లవీనాబాయి ఉన్నత చదువుల కోసం కిసాన్ పరివార్ లిమిటెడ్ అధినేత నునావత్ భూపాల్‌నాయక్ ఆర్థిక సాయం అందించారు. ప్రస్తుతం ఖమ్మంలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న ఆమె ఉన్నత చదువులకు పద్మజా చారిటబుల్ ట్రస్ట్, కిసాన్ పరివార్ హైదరాబాద్ కొండాపూర్ లోని తమ కార్యాలయంలో సంయుక్తంగా రూ.75వేల చెక్కును విష్ణు నాయక్‌కు శుక్రవారం రాత్రి అందజేశారు. కిసాన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్ పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులాల్లో పోస్టులను భర్తీ చేయాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 31 : జిల్లాలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అజయ్ సారథి అన్నారు. శనివారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా సబ్జెక్టుల వారీగా సరిపడ సంఖ్యలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెరుగు కుమార్, శ్రావణ్, అశోక్ పాల్గొన్నారు.

కురవిలో రేపు ఉచిత వైద్య పరీక్ష శిబిరం

కురవి, ఆగస్టు 31: తెలంగాణ ప్రభుత్వ ఆయుష్ శాఖ ఆదేశాల మేరకు ఈనెల 2న మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య పరీక్ష శిబిరం నిర్వహించనున్నారు. ఇందులో బీపీ, షుగర్, ఆర్థరైటిస్, వెన్నునొప్పి, జ్వరం, జనరల్ వీక్‌నెస్‌తోపాటు దీర్ఘకాలిక వ్యాధులకు పరీక్షలు చేసి, ఉచితంగా వైద్యం చేయనున్నారు. ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ మంజులాదేవి, వసుంధర దేవి, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రావణ్‌కుమార్, ఫార్మసిస్టు ఇందు, రమేశ్ పాల్గొననున్నారు.

ప్రైవేట్ హాస్పిటళ్లలో కొనసాగుతున్న తనిఖీలు

తనిఖీ చేస్తున్న జిల్లా వైద్య బృందం

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 31 : జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖ బృందాల ఆధ్వర్యంలో రెండో రోజు ప్రైవేట్ హాస్పిటళ్లలో తనిఖీలు కొనసాగాయి. శనివారం పట్టణంలోని సిద్ధార్థ ప్రైవేట్ హాస్పిటల్‌ను ఆకస్మికంగా వైద్య బృందం తనిఖీ చేశారు. ప్రోగ్రాం అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్‌లో మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి కేసులు నమోదైతే జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో సమాచారం ఇవ్వాలన్నారు. హాస్పిటల్‌లో రక్తపరీక్షలు, చార్జీల వివరాలతో బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డాక్టర్లు రాజు, గీత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ చేస్తాం

గార్ల రైతు వేదికలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల

గార్ల/బయ్యారం, ఆగస్టు 31: గార్ల మండల కేంద్రంలోని రైతు వేదిక, బయ్యారంలోని కార్యాలయంలో శనివారం రైతు ఫ్యామిలీ గ్రూపింగ్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరికీ రుణమాఫీ అవుతుందని తెలిపారు. రేషన్ కార్డు లేని రైతుల కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి మరియన్న, ఏవో రామారావు, ఏఈవోలు కిరణ్, మహబూబాబాద్ డివిజన్ అధికారి శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి బానోత్ రాంజీ, ఏఈవో తేజస్వి, రచన, నాగరాజు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

కేసముద్రం/ఇనుగుర్తి, ఆగస్టు 31: జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్‌లో ఆదివారం జరిగే జనవిజ్ఞాన వేదిక జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర యాకాంతంగౌడ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జనవిజ్ఞాన వేదిక ఇనుగుర్తి మండల నూతన కమిటీని శనివారం ఆ వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర యాకాంతం గౌడ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జూనియర్ కళాశాలకు భవనం నిర్మించాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 31 : ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు అన్నారు. శనివారం పట్టణంలోని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుత భవనం శిథిలావస్థకు చేరిందని తెలిపారు. గుగులోత్ సూర్యప్రకాశ్, చందు, వికాశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

WANTED

★ Wanted MEP / Maintanance Manager, HR Managar Immediately Contact,Cell: 7337313271, 9949499959, 7337222112.
NTW-000

★ Wanted Front Office Staff, Accountants, Financial Counsellors, Nursing Staff, Pharmacist and OT Staff Cont: 7337313271, 9949499959, 7337222112.
NTW-000

ఎంట్రెన్స్ లేకున్నా B.Ed!

★మేనేజ్‌మెంట్ సీట్...! వాయిదాల్లో తక్కువ ఫీజు. సంప్రదించండి: JN B.Ed కాలేజీ, వేములవాడ. సెల్: 92469 32088.
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PLOT FOR SALE

★వరంగల్ నాయుడు పెట్రోల్‌పంప్, వరంగల్ నుండి ఖమ్మం హైవే రోడ్‌కు దగ్గరలో 248 చ.గ.లు Size: 64x35, 33 ఫీట్ల రోడ్ గల ప్లాట్ అమ్మబడును. సంప్ర: 9676147575
NTW-323349

★క్లియర్ టైటిల్ (45W X 54D) వెస్ట్ ఫేస్, LRS & బోర్ సౌకర్యం కలిగిన KUDA ప్లాట్ అమ్మబడును. KU బైపాస్ 100 ఫీట్ రోడ్‌కు 100 మీటర్ల దూరంలో, రెడ్డి కాలనీ, హన్మకొండ. 9348489945.
NT-332518

★వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. 7 ఎకరాల పొలం, బోరు బావితో సింగిల్ బిట్, భూపాలపల్లి జెన్‌కో దగ్గరగా. Ph: 7386700739.
NT-1262

To-Let / Rent

★ 3BHK Residence 2400 Sft. Semi Furnished as per vastu, Lift & Generator, Car Parking available for Rent @ Reddy colony near Vikas H.School, HNK. 8886996262.
KMM-12144

ADMISSIONS

★Seats available in Engineering, Medical & other Courses in Colleges of Hyderabad. Contact: 7799111873, 7799111874.
NT-333107-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

మున్సిపల్ చైర్మన్ వీరన్న, కమిషనర్ నరేశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్ కొండేటి హేమచంద్రశేఖర్, అంబేద్కర్‌నగర్ వాసులు

బ్రాహ్మణకుంటను పూడ్చొద్దు

డోర్నకల్, ఆగస్టు 31: మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు అంబేద్కర్‌నగర్‌లో ఉన్న బ్రాహ్మణకుంటను పూడ్చొద్దని వార్డు కౌన్సిలర్ కొండేటి హేమచంద్రశేఖర్, స్థానికులు శనివారం మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, మున్సిపల్ కమిషనర్ నరేశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. 1, 14 వార్డుల్లో డ్రెయినేజీ నీరు బ్రాహ్మణకుంటలోకి చేరుతాయని, కుంటను ఇప్పుడు పూడ్చి ఇళ్ల స్థలాలు చేయాలని చూస్తున్నారని తెలిపారు. కౌన్సిలర్లు కొండేటి హేమచంద్రశేఖర్, బోరగల్ల శరత్‌బాబు, శంకర్, కందుల మధు, వినయ్‌కుమార్, శ్రావణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్స్ సంఘం కమిటీ ఎన్నిక

పొక్కుల సదానందం

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 31 : ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ సంఘం నూతన కమిటీని శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర నాయకుడు ధర్మేంద్ర ఎన్నికల అధికారిగా వ్యవహరించగా, జిల్లా అధ్యక్షుడిగా పొక్కుల సదానందం, ఉపాధ్యక్షుడిగా రాగం పరశురాములు, ప్రధాన కార్యదర్శిగా బానోత్ వెంకన్న, సంయుక్త కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా అజీజ్‌బేగ్ మీర్జా, మహిళా కార్యదర్శిగా రాజకుమారిని ఎన్నుకున్నట్లు వివరించారు.

పెద్దవంగర ఎస్సైగా క్రాంతికిరణ్

పెద్దవంగర, ఆగస్టు 31: మండలంలోని పెద్దవంగర ఎస్సైగా క్రాంతికిరణ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన జి.ఉపేందర్ ఇటీవల తొర్రూరుకు బదిలీ అయ్యారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వీఆర్‌లో ఉన్న క్రాంతికిరణ్ పెద్దవంగరకు బదిలీ కాగా బాధ్యతలు చేపట్టారు.

ఫాగింగ్ మిషన్‌లో మంటలు

పంచాయతీ సిబ్బందికి త్రుటిలో తప్పిన ప్రమాదం

నెల్లికుదురు, ఆగస్టు 31 : మండలంలోని రాజులకొత్తపల్లిలో శుక్రవారం సాయంత్రం దోమల నివారణకు ఫాగింగ్ చేస్తుండగా పంచాయతీ సిబ్బందికి త్రుటిలో ప్రమాదం తప్పింది. పంచాయతీ సిబ్బంది మహమ్మద్ సుభాన్, తూళ్ల ఎల్లయ్య దోమల నివారణ కోసం ఫాగింగ్ మిషన్ పెట్రోల్, డీజిల్ పోసి మిషన్ ద్వారా వీధుల్లో ఫాగింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో మిషన్‌లో ఒక్కసారిగా మంటలు వచ్చాయి. వెంటనే సిబ్బంది మిషన్‌ను అక్కడే వదిలి పరుగెత్తారు. మంటలు పెరిగి పూర్తిగా దగ్ధమైంది. ఇలాంటి ప్రమాదకరమైన పనులను ప్రభుత్వం పంచాయతీ సిబ్బందితో చేయించొద్దని తెలంగాణ వర్కర్స్ అండ్ యూనియన్ మండల కార్యదర్శి బొల్లం ఎల్లయ్య అన్నారు.

నేటి నుంచి సదరం స్లాట్ బుకింగ్

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 31 : సదరం క్యాంప్ కోసం ఆదివారం నుంచి అర్హులైన దివ్యాంగులు మీ సేవ సెంటర్లలో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన్ రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మీసేవ సెంటర్లలో ఈ స్లాట్ 11.30 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

స్వామివారికి తిరుప్పావడసేవా

తిరుప్పావడసేవలో పాల్గొన్న తహసీల్దార్

నర్సింహులపేట, ఆగస్టు 31 : మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రి పర్వతంపై వేంకటేశ్వరస్వామి సమేత పద్మావతి, అలివేలు మంగమ్మ ఆలయంలో మొదటిసారిగా తిరుప్పావడ సేవా (అన్న కూటోత్సవం) నిర్వహించారు. శ్రావణ శనివారం సందర్భంగా ఈవో వేణుగోపాల్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు శ్రీ నందనాచార్యులు, రాంబాబు చార్యులు, వేద మంత్రోచరణల మధ్య పూజలు చేశారు. ముఖ్య అతిథిగా దేవాదాయ శాఖ జిల్లా పరిశీలకురాలు నందనం కవిత, తహసీల్దార్ చప్పిడి నాగరాజు, నాయీబ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షుడు ఎరనాగి రమేశ్, ఆర్ఐ అఖిల్ పాల్గొన్నారు.

కేజీబీవీ భవనాన్ని పరిశీలించిన డీఈవో, ఆర్‌డీవో

చిన్నగూడూరు : కస్తూర్బా భవనాన్ని పరిశీలిస్తున్న డీఈవో, ఆర్‌డీవో

చిన్నగూడూరు, ఆగస్టు 31: మండల కేంద్రంలోని కస్తూర్బా నూతన భవనాన్ని జిల్లా విద్యాశాఖాధికారి రాజేశ్వర్, ఆర్‌డీఓ నర్సింగరావు శనివారం సందర్శించి విచారణ చేపట్టారు. తన భూమిలో అక్రమంగా పాఠశాల భవన నిర్మాణం చేస్తున్నారంటూ కంచనపెల్లి వెంకన్న హైకోర్టులో కేసు వేశాడు. దీంతో 80శాతం పూర్తయిన భవన నిర్మాణ పనులు నిలిచాయి. స్థానిక ఎస్టీ హాస్టల్(బాలుర) భవనంలో ఉండే విద్యార్థులను ప్రైవేట్ భవనంలోకి మార్చి అదే భవనంలో కొనసాగుతున్నారు. అధికారులు సందర్శించి మాట్లాడారు. పనులను త్వరగా పూర్తి చేయించి విద్యార్థినులకు అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. భూ యజమాని వెంకన్నతో చర్చించి న్యాయం చేయనున్నట్లు పేర్కొన్నారు. జీసీడీఓ విజయకుమారి, తహసీల్దార్ మహబూబ్‌అలీ, ఏఎంఓ శ్రీరాములు, ఎస్ఓ లలిత ఉన్నారు.

కురవి కేజీబీవీని తనిఖీ చేసిన డీఈవో

కురవి : మండలంలోని నేరడ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని శనివారం డీఈవో రాజేశ్వర్, జీఈసీఓ విజయకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, స్టాక్‌రూం, రికార్డులను, రిజిష్టర్‌లను పరిశీలించారు. పాఠశాలకు వచ్చిన కూరగాయలు, కోడిగుడ్లు, బియ్యం నాణ్యతను చూశారు. సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న విద్యార్థినుల రిజిష్టర్‌ను తనిఖీ చేసి, ఉపాధ్యాయులు వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. జిల్లా ఏసీజీ శ్రీరాములు, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సరస్వతి పాల్గొన్నారు.

వార్డుల్లో సమస్యలను పరిష్కరించాలి

సంగయ్య దంపతులను సన్మానిస్తున్న నాయకులు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 31 : మున్సిపాలిటీలోని వార్డుల్లో సమస్యలను పరిష్కరించాలని సీపీఐ నాయకులు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్ అన్నారు. శనివారం పట్టణంలోని 11వ వార్డులో వారు ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ తాగునీరు సరిగా లేదని, రోడ్లు గుంతలు పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పారిశుధ్య లోపంతో దోమలు పెరిగి విషజ్వరాలు ప్రబలుతున్నాయని, అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. వెంకన్న సాంబలక్ష్మి, వినయ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

డోర్నకల్, ఆగస్టు 31: కన్నెగుండ్ల జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుడు ఎం.సంగయ్య ఉద్యోగ విరమణ పొందగా శనివారం ఘనంగా సన్మానించారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రీనారాయణ, ఎంఈవో పూల్‌చంద్, పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల సతీశ్‌రెడ్డి, ఎంఎన్‌వో లక్ష్మి, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు వెంపటి సీతారాములు, కాంప్లెక్స్ హెచ్ఎం రుక్మాంధరావు, పీఆర్టీయూ డీఎస్ వినోద్, అంగోత్ రమేశ్ పాల్గొన్నారు.

హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

డోర్నకల్: మై